# ప్రేమపక్షి!

శ్రీ బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

చిక్కు చిక్కుల జోడు, బంగాళీ లాల్చీ, బుట్ట క్రాఫింగు, అదంతా ప్రేమ పిశాచి వేషం.

అతడి పేరు, పరీక్షిత్తుని, పక్షి అని తగ్గించేడు. అతనిభాష ప్రేమభాష. అంచేత పేరు "ప్రేమపక్షి"

అతని స్నేహితుడు రామం, వచ్చేడు. ఏంరా పక్షి ఎటు?"

"పలకను, పేరంతా పెట్టి పిలవలేవూ?"

"ఓ ప్రేమపక్షీ, శకునపక్షీ, అక్కుపక్షీ ఎటు కేంపు"

"అది గదీ, ఇవిగో, మొన్ననే పంపిన ఉత్తరాలకి, నన్ను ప్రేమిస్తున్నట్టుగా వచ్చిన పదిహేను కవర్లు."

రామం, ఆశ్చర్యపడ్డాడు; కవర్లుచూసి, పకపక నవ్వుతూ "ఇవి ఎవరువ్రాసిరో తెలుసా, సానివాళ్లురా," అన్నాడు. పక్షికి కోపం వచ్చింది, "వాళ్లుమాత్రం ఆడవాళ్లుగారా, నాకు అందరు ఆడవాళ్లు సమానం."

"నీ ప్రవర్తన, శీలం, పాడుచేసుకుంటున్నావురా"

"మగవాళ్ళు ఎలా తిరిగినా, ఫరవాలేదు, ఆడాళ్ళుమాత్రం శీలం నిలబెట్టుకోకపోతే, ఏ నరకంలోనో దభీమని పడతారు.

"ఆడాళ్ళు శీలవతులైతే, నీవాంటి మొగాళ్లకి చెప్పు దెబ్బలే."

"ఎలాగయినా, మేరేజ్ అనే విషయానికి, ఒప్పుకోనురా, బెర్నాడ్‌షా కూడా ఒప్పుకోడుగా మరి."

"ఊకదంపుడు ఆర్గ్యుమెంట్లుకితలాతోకా ఉండదు."

"సాయంత్రం బీచికి వెళ్లాలి, తప్పక రా."

"అలాగే లే"

బీచ్ అంతా చీకటిగా ఉంది. గాలి శబ్దం, కెరటాల శబ్దం కలిశాయి. పక్షి టార్చిలైటు వేసి తలదువ్వుకున్నాడు, పక్కన రామం, ఆలోచిస్తున్నాడు.

పక్షి రామం చెవిపట్టి ఒక్కసారి లాగేడు. "నేచెప్పిన స్త్రీ అదిగో అక్కడ, ఎర్ర చీర, ఎవరితోనో మాట్లాడుతోంది. చూసేవా, నిన్నవచ్చిందే, ఇది. ఆహా! ఎంత అందంగా ఉంది. రంభ, ఊర్వశి, తిలోత్తమ, మేనక, ఆహా! హా."

"ఏమిటో, చీకటి ఎవరో, స్త్రీ యే గాబోలు, కాషాయ చీరె..."

"ఉష్ గట్టిగా మాట్లాడకు, కావాలంటే టార్చిలైటు వేస్తాను."

"నీ పుణ్యముంటుంది, బాబూ, అలాంటి సున్నప్పిడత వ్యవహారం మాత్రం చెయ్యక."

చల్లని గాలిలో, పక్షి రాసుకున్న సెంటు గుప్పు గుప్పున తెరల తెరలగా కొడుతోంది. "ఆహా! ఏమి సువాసన, ఏమి అందమోయ్ దాని తస్సా చెక్కా, దేవకన్యక."

దేవకన్యకో, దెయ్యకన్యకో, అసలు ఈచీకట్లో నాకు కనబడ లేదు."

"గప్ చిప్, అంతా సైలెన్సు మెంటైన్ చెయ్యాలి. అదిగో ఆ మెదగ్గరున్న మేల్ వెళ్లిపోయాడు, పద వెళ్దాం. ఇద్దరూ వెళ్లేరు. అంతా చీకటి. కొంచెం దూరంలో నిల్చున్న పక్షి టార్చివేసాడు రామం పక పక నవ్వుతున్నాడు, పక్షీ 'సైలెన్సు ఏమిటా నవ్వు, పోకిరీ వెధవలాగు' అన్నాడు. 'నీకు కళ్ళు పోయాయిరా,' అన్నాడు రామం. 'ప్రేమ గుడ్డిది. సౌందర్య కన్పిస్తోంది కాని,జుట్టు..."

చటుక్కున వెనుతిరిగి, "ఎవరికోసం. సార్" అన్నాడా కాషాయగుడ్డలు కట్టుకున్న యువకుడు. "సారీ, మా వాళ్ళు అనుకున్నాం, అన్నాడు రామం, పక్షి నిట్టూర్పు విడిచేడు

"ఒక్క నిముషంలో, వెళ్లిపోవాలింటికి" అన్నాడు పక్షి.

"నువ్వంటే పక్షివి, నీలోవుండే, భావాల్లాగే, నువ్వు ఎగిరిపోదా మనుకుంటావు, కాని రెక్కలు లేవు. పాపం."


మొదటి బహుమానం మీదే!

పోటీ పందెములలో పాల్గొనేవారు వేలకొలదిగా ఆర్జించవచ్చు.

ఈనాడు తెనుగుపత్రికలలో వెలువడే పోటీపందెములలో సునాయాసంగా గెలుపొందడానికి మీకు అవకాశం వుంది.

# శబ్దార్థచంద్రిక

మీ దగ్గరవుంటే ఎటువంటి పజలునైనా అతిసునాయాసంగా నిముషాలమీద పూర్తిచేసి పారవేసి బహుమతులు పొందవచ్చు. ఇప్పటికి అప్పుడే యెందరో 886 పేజీల శబ్దార్థచంద్రిక తెప్పించుకొని లాభం పొందారు. శబ్దార్థచంద్రిక పదకోశము వెల రు 4-0-0 మాత్రమే. వి. పి. ఛార్జి వేరు. కావలసినవారు ముందుగా 2 రూపాయలు అడ్వాన్సుగా పంపాలి.

ఆంధ్రా బుక్ సర్వీస్, [కృష్ణా డైరీ]

21, ఎర్రబాలుచెట్టి వీధి, జి. టి. మద్రాసు.



# *SEXUAL LOVING BOOKS*

Sexual Beauty of the Female from thoroug by illustrated with 185 Photos, Rs. **4-8-0.** Sex Pictorial with Hundreds of Pictures. It contains 21 Chapters and also special secret pictures. Sealed in the end Rs. **4-8-0**



*Sex and the Girl of 18* It describes frankly everything pertaining to female sex, Sexual Love etc., with 40 illustrations Rs. **2**

*Rati Sastra:* This book contains a number of Sexual secrets and its vivid illustrations Rs. 1-12-0

| | | |
|---|---|---|
| *Sex Orgains in Woman* Illustrated | „ | 0-12-0 |
| *Hidden Exercises of Enjoyment* Illustrated | „ | 0-8-0 |
| *Secrets of Sexual Science* Illustrated | „ | 0-8-0 |
| *Hidden Powers in Man 500 Pages* | „ | 2-8-0 |
| *Secret of Sexual Bliss* Illustrated | „ | 1-0-0 |
| *Female Sex Organ* Illustrated | „ | 0-8-0 |

**T. R. ROYAL & CO.,**

**3,Krishnappa Naick Tank Street, G. T., MADRAS**